

# నిరుద్యోగం

శ్రీ కవికొండల వెంకటరావు.

ఉద్యోగయత్ని:-ఈ నిరుద్యోగ సమస్య సాల్వ్ అయ్యే సూత్రం ఏమీ గోచరించడం లేదు.

సలహాదారు:-ఓయి! వెఱ్ఱివాడా! నిర్ద్వంద్వుడవై, అనగా, పెళ్లిఅయి వుంటే పెళ్లాన్ని విడిచి, పెళ్లి కాక పోతే బ్రహ్మచారివిగానే వుండి పోయి, నిర్మోహమాటంగా, అనగా ఒకళ్లు నిన్ను బొట్టెట్టి పిలవలేదనే ఇది లేకుండా, యింట్లో ప్రవేశించి, నిరహంకారబుద్ధితో, అనగా, సోహంభావం పెంచుకున్న వాడవై, అనగా, స్వః = ఆ యింటి యజమాని అహం = నేనే అనే బుద్ధితో- అతగాడు దాచి వుంచుకున్న చీనామితాయివుండల డేకీల తియ్యని తినుబండారాలన్నీ తినేస్తూ వుండవోయి ఉత్తిష్ఠ ధనంజయ! లేచి ధనాన్ని జయించు అనే భగద్గీతా వాక్యాన్ని ఎక్కడ పడితే అక్కడ అథారిటిగా కోట్ చెయ్యవోయి!

★

ఒక సరుసుడు:-ఆమె సింగారం బాహూ బాగా వుంది!

రెండో సరసుడు:-ఎందుకు బాగా వుండదూ? వొళ్లంతా ఆమెది బంగారం కదండీ!

మొదటివాడు:-మీరూ చూచారూ?

రెండోవాడు:-న్యూడ్ కల్ట్ మనిపొయిది! ఎవరు చూడకుండా వుండగలరు?

★

దేశ సేవకుడు:-మనం బయితుల్లా కూర్చుంటే రైతు యొక్క ఘోర దరిద్రత ఎలా నివారణ వుతుంది చెప్పు.

తోడి సేవకుడు:-ఉండరా! లేస్తే మతి పోతూ వుంది. హెడ్ రీ లవుతూ వుంది.

దేశ సేవకుడు:-రా! పెద్ద రైతింట్లో ఇంత కాఫీ పోయిస్తాను.

★

గృహస్థు:-మా మామిడిచెట్టు కాయలన్నీ కొట్టేస్తున్నాడు మీవాడు.

ప్రక్కింటి ఆతడు:-పిల్లవాడు కదండీ.

ప్రక్కింటి ఆతడు.-మా అరటిమొక్క తినేస్తూ వుంది మీ గొడ్డు.

గృహస్థు:-లేగదూడ కదండీ.

★

ప్రశ్న:-మొగాళ్ల బండిలో ఆడాళ్ళెక్కి కూర్చోవచ్చు గాని ఆడాళ్ల బండిలో మొగాళ్ళెక్క కూడ దంట! అదేం సబబో!

జవాబు:-మొగాళ్ళల్లో ఆడాళ్ళిమిడి ఇరికి కూర్చో గలరు. ఆడాళ్ళల్లో మగళ్ళల్లా కూర్చోలేరు. ఆ పొందికేదీ మొగాళ్ళకు?

★

ప్రశ్న:-నాటకాల్లో అతడెప్పుడూ హరిశ్చంద్రుడి వేషం, వీడెప్పుడూ చంద్రమతి వేషం వేస్తారేం?

జవాబు:-వాడిచేత వీడు పోషింపబడుతూ ఇద్దరూ కలిసి మరొకడికి బాకీ తేలారు కాబోలు.

★

వేశ్య:-మర్యాద అన్నది ఇచ్చి పుచ్చుకోవాలి!

విటుడు:-ముద్దయినా అంతే:

★

ప్రశ్న:-నేషన్సు అన్నింటిలోకి గొప్ప నేషన్ ఏదిరా?

జవాబు:-ఈ మధ్య జరిగిన కారొనేషన్ అండీ!

★

ప్రశ్న.-దేనికోసంరా అలా విలపించి పోతున్నావు?

జవాబు:-కంట్లో నుసుం పడి చచ్చింది.


# జీవబ్రహ్మైక్య రాజయోగ సారామృతము.

ఇది, కడప శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే ముద్రింపబడినది.

| | |
|---|---|
| 1276–పుటలు, 48–పటములుగలది, మూడవ కూర్పు. కాలికోబయిండు | రూ. 4–4–0 |
| గూఢార్థ సంగ్రహ సహిత శ్రీ భగవద్గీత | రూ. 2–4–0 |
| శ్రీ కబీర్‌దాసు చరిత్రము | రూ. 2–4–0 |
| శరీరదేవాలయ రహస్యార్థపారిజాతము | రూ. 0–6–0 |

## చిత్రగుప్త ఆఫీసు.

సౌకారుపేట పోస్టు, మదరాసు.